
## సామల వరుణ్ పుట్టినరోజున అన్నదానం




**నార్కెట్‌పల్లి, ఆగస్టు 08 (సత్యనిష్ట):** హయత్ నగర్ వాస్తవ్యులు సామల వరుణ్ పుట్టినరోజున సందర్భంగా వారి భార్య ప్రవళిక గారు నిరుపేదల ఆకలి నిలయం అయిన మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 619 రోజున, నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు బిక్షాటన చేసేవారికి 100 మందికి అన్నదానం చేయడం జరిగింది. తన భర్త యోగక్షేమం ముఖ్యం అంటూ,మన చుట్టూ వున్నవారికి ఆదుకుంటే, మనకు ఆపదకాలంలో మనకు ఆదరణ దొరుకుతుంది అని నమ్మి పేదవారికి అన్నదానం చేపియడం నాకు దొరికిన వరంల భవిస్తున్నాను అని తెలిపారు.



# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

09 ఆదివారం ఆగస్టు 2026 పేజీలు: 3

# నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు త్రాగునీటికి సరిపోతుంది

- **ఎన్లినో కారణంగా ప్రస్తుతం నీటికి ఇబ్బందే**
- **రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలి**
- **రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నలగొండ-ఆగస్టు 8 (సత్య నిష్ట)**

ఎల్ నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుండి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయకుండా ఆరు తడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందు కష్ట కాలంలో అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్ స్టోరేజ్ లో ఉందని, శ్రీశైలం నుండి నీరు వచ్చినప్పటికి పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు .ఏ ఎం ఆర్ పి కూడా సగమే నిండిందని ,గతంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని, రాబోయే రోజుల్లో సూపర్ ఎల్ నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని, అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరు తడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడి లో భాగంగా 33 వేల ఎకరాలలో వరికి వదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని ,అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరు తడి పంటలు వేయించాలన్నారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్ఫార్మర్ల పై ఉన్న ఓవర్ లోడ్ ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామాగ్రిని తెప్పిస్తామన్నారు. కరువు వచ్చినప్పటికి నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని, పనులు కొనసాగుతున్నాయని, ఎఎం ఆర్పీ, ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణ వెల్లేముల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, కరువు వచ్చినా సరే శ్రీశైలం డెడ్ స్టోరేజ్ లో ఉన్నప్పటికీ ఎస్ఎల్బీసీ నుండి సాగునీరు అందించవచ్చన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్ట కాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను ని ం ం త ం ం నిర్వహించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని,దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకు పనికిరాకుండా పోతాయని, విపరీతంగా ఎరువులు వాడడం, నిరంతరం వరి సాగు చేయటం వల్ల భవిష్యత్ లో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు, ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, జిల్లాకు 5 వేల యూనిట్ల స్ప్రింక్లర్లు కావాలని అధికారులు కోరగా తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఎంఎల్సి శంకర్ నాయక్ మాట్లాడుతూ ఎల్ నినో వల్ల రాబోయే రోజుల్లో సాగునీటికి మరింత ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉందని, అందువల్ల పంట మార్పిడి పై రైతుల వద్దకు వెళ్లి చెప్పాల్సిన అవసరం ఉందని ,ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేసి రైతులను చైతన్యం చేయాలని, ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉన్నందున పంట మార్పిడి కింద మెట్ట పంటలు వేసుకునే విధంగా చైతన్యం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎల్ నినో వల్ల వర్షాలు లేనందున ప్రాజెక్టుల్లో కూడా సరైనంత నీరు లేదని, రానున్న రోజుల్లో పై నుండి సాగునీరు వచ్చే అవకాశాలు లేవని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజుల్లో రైతులు వేసుకోబోయే పంటలు, తాగునీరు, ఇతర సౌకర్యాలపై చర్చించి ప్రణాళిక రూపొందించేందుకు జిల్లా సాగునీటి సలహా మండల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెప్టెంబర్ లో కూడా సూపర్ ఎల్ నినో ప్రభావం ఉంటుందని ఉత్తర తెలంగాణకు మాత్రమే అక్కడక్కడ వర్షాలు వచ్చే అవకాశం ఉందని, దక్షిణ తెలంగాకు వర్షాలు లేవన్న వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని ,రైతులు పంటల మార్పిడిలో భాగంగా ఆరుతడి పంటలు వేసుకోవాలని, ఆగస్టు 15 వరకు మాత్రమే ఆరుతడి పంటలు వేసుకునేందుకు అవకాశం ఉన్నందున వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులను చైతన్యం చేయాలని కోరారు.

మున్సిపాలిటీలలో రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ ను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా నీటిపారుదల శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ,హాలియా ,నిడమనూరు పిఏ సి ఎస్ అధ్యక్షులు, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, తదితరులు హాజరయ్యారు

కాగా ప్రాజెక్టులు, గ్రౌండ్ వాటర్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, విద్యుత్ అధికారులు డిఆర్డిఓ ప్రస్తుతం సాగునీటి పరిస్థితి, పంటలు, రాబోయే రోజుల్లో చేపట్టవలసిన కార్యాచరణ పై సమావేశానికి వివరించారు.

## మన్యం బంద్



**విఆర్ పురం-సత్యనిష్ఠ :** పోలవరం జిల్లా గిరిజన ఆదివాసీ బంద్ పిలుపు మేరేకు చింత రేగు పల్లి గుండు గూడెం గ్రామంలో ఆదివాసీ నాయుకులు రోడ్డు పై బైటయించి బంద్ కార్యక్రమం విజయంతం చేశారు ఆదివాసీ నాయకులు పిట్ట రామారావు కొట్టం జయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అడివి బిడ్డల ఆలనా పాలన పాలకులకు పట్టడం లేదు పోలవరం బాధితులే అందుకు ప్రత్యేక నిదర్శనం గిరిజనుల హక్కులు చట్టాలు కాలరస్తున్న ప్రభుత్వాలను బుద్ధి చెప్పే సమయం ఏర్పడిందని 9వ తేదీన ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ఆదివాసుల అందరం ఏకం కావాలని రాజ్యాంగం లోని పదవ అధ్యాయం ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ రచనలు కల్పించబడ్డాయి 1200 ఆదివాసి తెగలుండగా వాటిలో 705 తెగలను మాత్రమే భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఎస్టీలుగా గుర్తించింది ఆదివాసుల అభివృద్ధి అనేది శక్తిసామర్థ్యాలు నైపుణ్యంతో జరగాలని చదువు చదువుకున్న వారికి తగిన శిక్షణ ఇచ్చి వారిననే పాలకులుగా నియమిం చాలని ఆదివాసుల భాష సంస్కృతిని కాపాడుకోవాలని మోడీ అధికారం చేపట్టిన తర్వాత గిరిజన హక్కులను ఒక్కొక్కటిగా ఉపసంహరిస్తు న్నారని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3జీఓ 1/70 యాక్ట్ అమలు చేస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆదివాసి గిరిజన నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం



కోదాడ – ఆగస్టు 8 (సత్యనిష్ఠ), గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అందరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో కత్రం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ చెకప్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. పురుషులు స్త్రీలు యువకులు మొత్తం 150 మంది, (150 ఓపీలు) వచ్చినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో వైద్యమునకు దూరం కాకూడ దనే ఉద్దేశంతో పేదలందరికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో కత్రం ఫౌండేషన్ మెగా హెల్త్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు అన్ని రకాల మందులను ఉచితంగా అందించారు. అలాగే బీపీ, షుగర్, రక్త పరీక్షలు, ఈసీజీ తదితర వైద్య పరీక్షలను కూడా ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్ రెడ్డి, డాక్టర్ కావ్య శ్రీ,, ఫార్మసిస్ట్ ఎం సతీష్, ఎల్.టీ. అభిలాష్, ఆపరేటర్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సమావేశం ప్రారంభించిన మాజీ జస్టిస్ సుదర్శన్ రెడ్డి



**బెంగళూరు-ఆగస్టు 8 (సత్య నిష్ఠ)**

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని బెంగుళూరు గేట్ హోటల్ లో ఆగస్టు 8,9 తేదీలలో జరుగుతున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ప్రారంభించిన సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ది వైర్ మీడియా సంస్థ వ్యవస్థాపకులు సిధార్థ్ వరదరాజన్ లు. ఐజేయు అధ్యక్షులు బల్విందర్ సింగ్ జమ్ము అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మీడియా అకాడమీ చైర్మన్లు కె. శ్రీనివాస్ రెడ్డి, అంజూమ్ ఖన్నన్, ఐజేయు ప్రధాన కార్యదర్శి డి. సోమసుందర్, జాతీయ మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, ఎస్.ఎన్. సిన్హాలతో పాటు 23రాష్ట్రాల జర్నలిస్ట్స్ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జాతీయ కార్యవర్గం పాల్గొంది.

## క్విట్ ఇండియా స్ఫూర్తి,10న జైల్ బరో కోదాడ, వేలాదిగా కదలిరండి

- **ప్రచార జాత ప్రారంభ సభలో ములకలపల్లి రాములు**



**కోదాడ – ఆగస్టు 8 (సత్యనిష్ఠ),** దేశ వ్యాప్త పిలుపు లో భాగంగా కోదాడ పట్టణంలో ఈనెల 10న జరిగే జైలు భరో కార్యక్రమానికి వేలాదిగా కదలి రావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపు నిచ్చారు. ఆయన శనివారం కోదాడ పట్టణం లోని భగత్ సింగ్ సెంటర్లో జైల్ బరో కార్యక్రమ ప్రచార జాతాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ములకలపల్లి రాములు మాట్లాడుతూ 1942 ఆగస్టు 8 వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభ మైందని ఆగస్టు 8 చారిత్రాత్మక మైన రోజు అని ఆయన గుర్తు చేశారు. క్విట్ ఇండియా స్ఫూర్తితో ఆగస్టు 10న కోదాడ పట్టణంలో వేలాది మంది కదిలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. కేంద్రంలో అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ కార్మిక, కర్షక వ్యవసాయ కార్మికుల హక్కు లను కాల రాస్తూ భారత వ్యవ సాయ రంగాన్ని బహుళ జాతి కంపెనీలకు దారా దత్తశీ చేస్తు న్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ బహుళ జాతి కంపెనీలతో స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొని భారత వ్యవసాయ రంగాన్ని దివాల తీస్తున్నాడని ఆయన అన్నారు. యూపీఏ 1. ప్రభుత్వం లో పోరాడి సాధించు కున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి ప్రజా వ్యతిరేక మైన విబిజి రాంజీ పథకాన్ని తెచ్చి పేద వ్యవసాయ కార్మిక కంట్లో మట్టి కొట్టాడని ఆయన విమర్శించా రు. కేంద్ర ప్రభుత్వం వెంటనే వివిజి రాంజీ పథకాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని, విత్తన చట్టాన్ని రద్దు చేసి భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వర రావు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ, రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు, రైతు సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ సైదా, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాధాకృష్ణ, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, నరసాని వెంకటేశ్వర్లు, ఆరే రామ కృష్ణారెడ్డి, కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, రైతు సంఘం నాయకులు నాగటి రాములు, రామారావు, వీరయ్య, వెంకటేశ్వర్లు, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌పురం మండలంలో బంద్ విజయవంతం

- **పోలీసులు హెచ్చరికలు, ఎదుర్కొని బంద్ ను జయప్రదం చేసిన ఆదివాసీ గిరిజన సంఘాలు**
- **స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు వాణిజ్య సమిదాయాలు**
- **రాకపోకలకు తీవ్ర అంతరాయం**



**విఆర్ పురం–సత్యనిష్ఠ**
పోలవరం జిల్లా

జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీలో గిరిజనేతరుల ఆక్రమణల నిరోధం, 1/70 చట్టం పకడ్బందీగా అమలు కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘాల పిలుపు మేరకు శనివారం పూణెం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఏజన్సీ బంద్ విజయవంతం అయింది.బంద్ జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ పిలుపునిచ్చిన నేపద్యంలో బంద్ గురించి మండలంలో ఆదివాసీ సంఘాల నాయకులు గిరిజన గూడేలు, గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పోలీస్ ఆంక్షలు మధ్య జరిగిన బంద్ మండలం అంతా విజయవంతం అయ్యింది . చొప్పల్లి రామవరం సున్న వారిగూడెం అడవి వెంకన్నగూడెం పెద్దమటపల్లి ఉమ్మడివరం తదితర గ్రామాల్లో శనివారం ఉదయం నుండి గిరిజన నాయకులు రోడ్లపైకి వచ్చి రహదారులు నిర్బంధించారు. పలు గిరిజన సంఘాలు తమ పూర్తి మద్దతు తెలిపారు. మండల కేంద్రంలో బంద్ సందర్భంగా ఆదివాసి గిరిజన జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ చిక్కాల బాలు కొండారెడ్డి సంఘం కనకారెడ్డి మాట్లాడుతూ .గిరిజనుల రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ,జీవో నంబర్3. 1/70 ప్రతిష్ట అమలుకై,ఏజన్సీలో నూరు శాతం ఉద్యోగ అవకాశాలు గిరిజనులకే కేటాయించాలని, ప్రత్యేక డీఎస్సీ తీసుకురావాలని ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఈ మన్యం బంద్ కు పిలుపునిచ్చినట్లు తెలిపారు.బంద్ కు ఆటో యూనియన్ రవాణా రంగాలు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కారం లక్ష్మి, గిరిజన సంఘం మండల,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు కారం సుందరయ్య మండల కార్యదర్శి పూనం. ప్రదీప్ కుమార్, గిరిజన సంఘం సీనియర్ నాయకులు సున్నం రాజు లు సోయం. చిన్న బాబు గిరిజన సంఘం నాయకులు పాయం లక్ష్మణరావు వేటగాని మల్లయ్య, సున్నం రాజు, పిట్ట రామారావు పులి బుజ్జి, కారం సత్తిబాబు, మీడియం సీతయ్య, తుర్రం బాబురావు, తోడంరాజు, గొంది ధారయ, పీసా కమిటీ మండల కార్యదర్శి వేటగాని సూరిబాబు, ప్రజానాట్యమండలి వివిధ సంఘాల నాయకులు ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఫుట్‌పాత్‌లపై మటన్, చేపల విక్రయాలకు అనుమతి లేదు

- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ



**నల్లగొండ- ఆగస్టు 8 (సత్య నిష్ట)**

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఫుట్‌పాత్‌లు, రోడ్లు, ప్రజా ప్రదేశాల్లో మటన్, చేపల దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు నిర్వహించడం ఇకపై అనుమతించబడదని మున్సిపల్ కమిషనర్ బి. వంశీ కృష్ణ తెలిపారు. ముఖ్యంగా ఆదివారాల్లో ఫుట్‌పాత్‌లపై మటన్, చేపల విక్రయాలు నిర్వహించడం వల్ల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు, మాంసం, చేపల వ్యర్థాలను రోడ్లు, డ్రైన్లలో పడవేయడం వల్ల అపరిశుభ్రత, దుర్వాసన, ప్రజారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై అనుమతి/లైసెన్స్ కలిగిన దుకాణ ప్రాంగణాల్లో మాత్రమే మటన్, చేపల విక్రయాలు నిర్వహించాలి. ఫుట్‌పాత్‌లు, రోడ్లు, ప్రజా ప్రదేశాలను వ్యాపార కార్యకలాపాలకు వినియోగించరాదని కమిషనర్ స్పష్టం చేశారు. తెలంగాణ మున్సిపాలిటీల చట్టం, 2019లోని సెక్షన్ 146(3)లిలి మరియు మాంసం కోయడం/వధకు సంబంధించిన సెక్షన్ 152 తదితర సంబంధిత నిబంధనల ప్రకారం మున్సిపల్ అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి ఫుట్‌పాత్‌లపై మటన్ లేదా చేపల విక్రయాలు నిర్వహించినట్లయితే వ్యాపారం నిలిపివేత, ఆక్రమణ తొలగింపు, లైసెన్స్‌పై చర్యలు, అవసరమైన సందర్భాల్లో దుకాణం సీజ్ చేయడం, సామగ్రి స్వాధీనంలి వంటి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ప్రజారోగ్యం, పారిశుధ్యం, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మటన్, చేపల వ్యాపారులు మున్సిపల్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కమిషనర్ కోరారు.

# దోమలపల్లి ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**నలగొండ-ఆగస్టు 8 (సత్యనిష్ట)**

తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ మండలం దోమలపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ కే.శైలజల ద్వారా 2026 వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న ఫుట్బాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌లు అందజేయడం జరిగిందని ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ప్రతి విద్యార్థి చదువులు, క్రీడలలో పాల్గొనడం ద్వారా శారీరకంగా, మానసికంగా వికాసం కలుగుతుందని తెలియజేస్తూ ఎఖీూ అందిస్తున్న సహకారాన్ని తీసుకొని ఉత్తమ ఫుట్బాల్ క్రీడాకారులుగా తయారై జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులకు సూచించారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత వాడలు



**భువనగిరి-ఆగస్టు 8( సత్యనిష్ట):** స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్స రాలు గడిచిన అభివృద్ధికి ఆమడ దూరంలో దళితులు, దళిత వాడలు ఉన్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జల్లెల పెంటయ్య, కొండమడుగు నర్సింహ్మలు ఆవేదన వ్యక్తపరిచారు. శనివారం చౌటుప్పల మండల పరిధిలోని మసీదుగూడెం గ్రామంలో దళిత వాడలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా పెంటయ్య, నర్సింహలు మాట్లాడుతూ గ్రామంలో దళిత కుటుంబాలు 25 ఉంటే కేవలం ఐదుగురికి మాత్రమే స్లాబ్ ఇండ్లు ఉన్నాయని మిగతా వారికి పెంకలు, రేకుల ఇండ్లు ఉండి ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా ఐదు కుటుంబాలకు సెంటు భూమిలేదని మిగతా కుటుంబాలకు కూడా ఎకరంలోపు భూములు ఉన్నాయని వారందరికీ ప్రభుత్వం ఒక్కొక్కరికి 3 ఎకరాల భూమిని ఇవ్వాలని అన్నారు. దళితవాడలలో మురికి కాలువలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఉన్న మురికి కాలువలు కూడా అస్తవ్యస్తంగా ఉండి దోమల బెడదతో, వాసనతో ఆయా ఇండ్లలో ఉండలేకపోతున్నారని వివిధ జబ్బులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని సూచించారు. నేటికీ విద్య , వైద్యం, ఉపాధి అందని ద్రాక్ష లాగే మిగిలిందని ప్రభుత్వం దళితులకు, నిరుపేదలకు ఉచిత విద్య , వైద్యం అందించాలని కోరారు. దళితులకు సంబంధించిన సబ్ ప్లాన్ నిధులను, ప్రత్యేక నిధులను కేటాయించి జిల్లా వ్యాప్తంగా అన్ని దళితవాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు యాట బాలరాజు, చింతల సుదర్శన్, జిల్లా కమిటీ సభ్యులు మానే సాలయ్య, మండల కమిటీ సభ్యులు సంజీవ రమేష్ గ్రామ ప్రజలు చెక్క లింగస్వామి, రేణుక, శంకర్, నాగమ్మ , సురేష్, నాగలక్ష్మి, బక్క సురేష్, బాబు, సుజాత, రోనయ్య, యాదమ్మ , మల్లయ్య, అండాలు , పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పట్టించుకోకపోతే ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తాం

- 10న జైలు బరోను విజయవంతం చేయండి




**నల్లగొండ -ఆగస్టు 8 (సత్యనిష్ట)**

మధ్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండ దొడ్డి కొమరయ్య భవనంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం కందికట్ల వసంత అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులపై ప్రభుత్వం పిన్ని తల్లి ప్రేమను చూపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అత్యధికంగా మధ్యాహ్న భోజన కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని ప్రభుత్వమిచ్చే అతి తక్కువ పారితోషికలతో కుటుంబాలను పోషించలేక పాఠశాలలో విద్యార్థులకు అప్పు తెచ్చి వండి పెట్టలేక అప్పుల బాధతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమార్లు ప్రభుత్వాలకు తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాలు ఇచ్చి ఆందోళన చేసినప్పటికిని ప్రజా పాలనలో ప్రభుత్వాలు స్పందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పదివేల రూపాయల వేతనం నిర్ణయించి అమలు చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఇచ్చిన హామీని మరిచి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఉన్నా అప్పటివరకు ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా పదివేల వేతనం అయినా ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమ్మ ఆదర్శ కమిటీలు రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న ప్రభుత్వం మాత్రం అతి తక్కువ మెనూ చార్జీలు ఇచ్చి మెనూ ప్రకారం చేసి పెట్టాలని అనేక రకాలుగా ఒత్తిడి తెచ్చి కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు బిల్లులు సకాలంలో రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఏప్రిల్ నుంచి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని వంటకు సరిపడా గ్యాస్ను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలని కాటన్ దుస్తులను డ్రెస్ కోడ్‌గా ఇవ్వాలని ప్రోసిడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18, 19, 20 తేదీలలో జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించి ఆగస్టు 24వ తేదీన డిఈఓ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెంజర్ల సైదులు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, అరుణ జ్యోతి, అంజమ్మ, సుందర్, శంకరమ్మ, వెంకన్న, ఇంద్రమ్మ, అనసూర్య,రాములమ్మ, పూలమ్మ, నూర్జహాన్, సైదమ్మ, నాగమ్మ, నిర్మల, లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో...

# తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఆవిర్భావానికి ప్రకటన

**హైదరాబాద్-ఆగస్టు 8( సత్యనిష్ట)**
తెలంగాణ బ్రాహ్మణ అస్తిత్వ భూమికగా ఏర్పడిన తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే తెలంగాణ సమాజానికి విస్తృత సేవలు అందించాలి అనే ఆకాంక్షతో
భారతదేశ చరిత్రలోనే ప్రప్రదమంగా ఒకరకంగా చెప్పాలంటే ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా 1000 మంది సేవకులతో ఒక మెగా జంబో కమిటీని ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక 8 విభాగాలతో ప్రతి విభాగానికి 125 మంది నాయకులతో చాలా పటిష్టంగా ఏర్పడబోతుంది అని. తెలంగాణ బ్రాహ్మణ ఆధ్యాత్మిక వేదిక, తెలంగాణ బ్రాహ్మణ మేధో మండలి, తెలంగాణ బ్రాహ్మణ మహిళా సాధికారిక వేదిక, తెలంగాణ బ్రాహ్మణ యువ చైతన్య వేదిక, తెలంగాణ బ్రాహ్మణ రాజకీయ వేదిక, తెలంగాణ బ్రాహ్మణ ఎన్నారై సెల్, తెలంగాణ బ్రాహ్మణ సోషల్ మీడియా వారియర్స్ అని వీటన్నిటిని సమన్వయం చేసే వేదికగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక ఉంటుంది అని ఎనిమిది విభాగాలు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికకి పునాదులుగా ఉంటాయి అని తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక నాయకులు ప్రకటించారు.
తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఒకరి క్రింద ఒకరు పని చేసే వ్యవస్థగా కాకుండా తెలంగాణ బ్రాహ్మణులు సబండ వర్గాలతో సమైక్యమై




పనిచేసే వ్యవస్థగా ఉంటుందని అందుకని తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదికకి దీ-ఖీ=×జుచీణూ అని క్యాప్షన్ పెట్టుకున్నాము అని. దాని అబ్రివేషన్ B-FRIENDS (Brahman For social Re-engineering Inclusive Empowerment Networks Development System)గా ఉంటుంది అని తెలియజేశారు.
: తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక మరియు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక నాయకులందరూ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ వ్యవహారం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.
తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్కి చైర్మన్గా ఉండే వ్యక్తి న్యూట్రల్ గా ఉండాల్సింది పోయి దీూఖా అనే ఒక ప్రైవేట్ ఆర్గనైజేషన్ కి చీఫ్ కోఆర్డినేటర్ గా ఉంటూ సంక్షేమ పరిషత్ ఆఫీసులో ప్రైవేటు ప్రెస్మీట్లో పెట్టడం అధికార దుర్వినియోగమని దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.
తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ గారికి ఏమాత్రం కూడా గౌరవనీయకుండా ప్రైవేటు వ్యక్తులతో ప్రెస్ మీట్ పెట్టడం అనేది చాలా దుర్మార్గ చర్యగా అభివర్ణించారు.
బాస్ అనే ఫ్యూడలిస్టు పోకడతో తెలంగాణ సమాజానికి దూరం చేస్తున్న వారే అయోధ్య రామాలయం విషయంలో ఎలాంటి పరిపక్వత లేకుండా ప్రెస్ మీట్ పెట్టి హిందూ సమాజానికి కూడా బ్రాహ్మణులను దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు ఇది ఏమాత్రం తెలంగాణ భూమి పుత్రుడు ఊరుకోరని సనాతన ధర్మం పట్ల అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల పట్ల ఒక్క అడుగు కూడా వెనకకు వేయమని నేటి నుండి సబండ వర్గాలతో సమైక్యమై తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ ఉంచడమే తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక మరియు తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక ఉమ్మడి లక్ష్యమని ప్రకటించారు.
తెలంగాణ సంక్షేమ పరిషత్ బాధ్యులను ప్రకటించి మూడు నెలలు అవుతున్నా కూడా విదేశీ విద్య చదువుకోడానికి వెళ్లిన విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదు అని వెంటనే వారిని ప్రభుత్వం పెద్ద మనసుతో ఆదుకోవాలని కోరుకున్నారు.
అలాగే పేద బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అలాగే హెల్త్ కార్డు విషయంలో మిగతా ప్రభుత్వ సంక్షేమ ఫలాల విషయంలో ప్రాతినిధ్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా కోరారు.
ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారులకు సరైన ప్రాతినిధ్యమిచ్చి తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్త్ నియామకాలు కేవలం తెలంగాణ భూమి మిత్రులతోనే తప్పకుండా జరగాలని దీనితోపాటు మిగతా నామినేటెడ్ పోస్టులలో వారికి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ యజ్ఞం పవన్ కుమార్ శర్మ, పోచంపల్లి రమణారావు, అక్కినేపల్లి వేణు గోపాలరావు, గంప రామారావు, ఊర ప్రసాద రావు, గూడ రాజేశ్వరరావు, చకిలం నరసింహా రావు, సావాల్కర్ శ్రీధర్ రావు, నరసాపురం రవి కిరణ్, వింజమూరు మనోహర్రావు, గూడ జయరాం, చెన్నూరి లక్ష్మీ నరసింహారావు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

**బద్దం కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వాలీబాల్ పోటీలు.**

**కోదాడ - ఆగస్టు 8 (సత్యనిష్ట),** పట్టణంలో ?80 వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్దం కోటిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కోదాడ నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు (అండర్-14, అండర్-18) వాలీబాల్ పోటీలను ట్రస్ట్ చైర్మన్ బద్దం భద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని బాయ్స్ హైస్కూల్ నందు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమా నికి సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరిలు ముఖ్య అతిథులు గా హాజరై క్రీడలను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపి సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల కోసం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం అభినంద నీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ బద్దం






భద్రారెడ్డి మాట్లాడు తూ, నేను అత్యంత పేదరికంలో పుట్టాను. ఒకనాడు తినడానికి అన్నం లేక ఎన్నో కష్టాలు పడ్డాను. కానీ, నిరంతర శ్రమ, పట్టుదలతో కష్టపడి నేడు ఈ ఉన్నత స్థానానికి చేరుకున్నాను. మూడు పూటలా కడుపు నిండా తింటూ నా పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి స్థాయిలో నిలబెట్టాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే పేద పిల్లలు కూడా నా లాగే కష్టపడి విద్య, క్రీడల్లో రాణించి జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిర పడాలి. భవిష్యత్తులో కూడా మా ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు అన్ని రకాల సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఏనుగు ఉపేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్, పందిరి నాగిరెడ్డి, కౌన్సిలర్ సైదిబాబు, మామిడి రామారావు, పట్టణ ప్రముఖులు వేముల వెంకటేశ్వర్లు, వేనేపల్లి శ్రీనివాస రావు, నామా నరసింహా రావు, బడుగుల సైదులు, పంది తిరుపతయ్య, ముస్తఫా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, చారి, కొండల్, విద్యార్థులు పాల్గొన్నారు.